
# ఆరంగేట్రం




డాన్స్ మాస్టర్ తాండవకృష్ణ నట్టువాంగం; పండిట్ భరత్ శుక్లా మృదంగం; మిసెస్ రుక్మిణీ రామకృష్ణ వీణ- వీళ్ల కాంబినేషన్‌తో డాన్స్ ప్రోగ్రామ్ ఇవ్వగలగడం నగరంలోని కళాకారులంతా గొప్ప అదృష్టంగా భావిస్తారు. అలాంటిది పార్వతికి ఘనాపాఠీలైన ఈ ముగ్గురి కాంబినేషన్‌తో ఆరంగేట్రం ఇచ్చే అవకాశం దొరకడం మహాదృష్టంగా భావించారు పార్వతి తలిదండ్రులు.

పదహారేళ్ల పార్వతి బంగారు తీగె. అరవిచ్చిన ముద్దమందారంలాంటి పార్వతి రిహార్సల్స్‌లో పురివిప్పిన నెమలిలా నృత్యం చేస్తుంటే ప్రకృతి సైతం స్తంభించి మరీ ఆమె నృత్యాన్ని తిలకిస్తుందంటే అందులో అతిశయోక్తి ఏ మాత్రం లేదు. క్లాసులో ఫస్ట్, స్పోర్ట్సులో ఫస్ట్, డిబేటింగ్, వ్యాస రచన, అల్లిక- అన్నింటిలో ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకునే పార్వతిని కన్నందుకు కించిత్ గర్వపడ్డారు ఆమె తలిదండ్రులు.

డాన్స్ మాస్టర్ తాండవకృష్ణ పార్వతి తలిదండ్రులతో వివరించి చెప్పసాగాడు.

"ఆ నటరాజస్వామి కృపకు పాత్రులు గావడం ఎవరో కొందరికే లభ్యమయే అదృష్టం. అలాంటి అదృష్టం కలగడం మామూలు విషయమేం గాదు. మీ అమ్మాయి పార్వతి విషయానికొస్తే నేను అతిశయోక్తులు పలుకుతున్నానని మీరేం పొరబాటుగా భావించకండి. నా వద్ద ఇప్పటివరకూ రెండువేల మంది విద్యార్థినీ విద్యార్థులు నృత్యాన్ని అభ్యసించారు. కొందరు మన దేశంలో, మరి కొందరు విదేశాల్లో సైతం స్థిరపడి నృత్యాన్నే వృత్తిగా స్వీకరించి ఆ నటరాజస్వామి సేవలో నిమగ్నులైన వాళ్లు సైతం వున్న విషయం మీ అందరికీ తెలుసు. నే చెప్పొచ్చేదేమంటే పార్వతికి ఆ నటరాజస్వామి ఆశీర్వాదం వుంది. మిగిలిన కళాకారిణుల్లో లేని ఈజ్ వుంది. సునిశితమైన గ్రాహకశక్తి వుంది. అభ్యాసం చేసేప్పుడు వుండాల్సిన ఏకాగ్రత, స్ఫూర్తి, అభినయంలో ప్రత్యేకత- రస పోషణలో వేరెవ్వరూ చూపించలేనంత సొంత శైలీ అతి తక్కువ కాలంలోనే అలవడ్డాయి"

"అంతా మీ ఆశీర్వాదం మాస్టారూ!"- సంతోషంతో డాన్స్ మాస్టారి చేతిని తన చేతిలోకి తీసుకుని ఆదరపూర్వకంగా కరచాలనం చేశాడు పార్వతి తండ్రి జానకిరామ్. "నాదేముంది- అంతా ఆ నటరాజస్వామి దయ. అన్నట్లు రేపటి ప్రోగ్రామ్ మీకు తెలుసుగదా! సరిగ్గా సాయంత్రం ఆరున్నరయేసరికి అమ్మాయి నృత్యం ప్రారంభమవుతుంది. ఇలాంటి ముహూ

# వి.పి.బి.

ర్తం పాతికేళ్లకోసారిగాని లభ్యం గాదు. ముందుగా గణపతి స్తోత్రం- ఆ తరువాత గిరిజా కళ్యాణం! అమ్మాయిని రేపు దేవతార్చన చేయించి మరీ. తీసుకురండి''- చెప్పాడు డాన్స్ మాస్టార్.

"అలానే మాస్టారూ''- అన్నది పార్వతి తల్లి సీతమ్మ. "ఏదో పెద్ద వాడిని. చాదస్తంతో చెబుతున్నానని మీరేం అనుకోకండమ్మా! దేవతార్చన చేయించి...''

"మీరంతగా చెప్పాలా మాస్టారూ! పార్వతి మా ఏకైక సంతానం. మాకూ ఇలాంటి ఆచారాలున్నాయి. ఇంకా ప్రోగ్రామ్‌కు ఏమేంజేయాలో చెప్పండి''- అన్నాడు జానకిరామయ్య.

"ఏర్పాట్లన్నీ చకచకా జరిగిపోతు న్నాయి. అందరికీ ఇన్విటేషన్స్ వెళ్లాయి. స్టేజ్ ముందు భాగం దీపాల కాంతితో ధగధగ మెరిసేట్లు ప్రత్యేక ఇల్యూమినేషన్ కూడా ఆర్డర్ చేశాం. ముఖ్యఅతిథులు, అమ్మాయిని ఆశీర్వ దించే పెద్దలందరికీ ప్రత్యేక ఆహ్వానాలు

మాస్టారూ''- అంటూ కదిలారు జానకి రామ్ దంపతులు.

"వెళ్లొస్తా మాస్టారూ!''- అంటూ రిహార్సల్స్‌లో కలిగిన అలసటతో కొత్త అందాల్ని సంతరించుకున్న పార్వతి కూడా మాస్టారు నుంచి సెలవు తీసుకుంది.

ముగ్గురూ కలిసి కార్లో కూర్చు న్నారు. కారు హుషారుగా కదిలింది.

మరుసటి రోజు సాయంత్రం-

ఆ వూరికి ఆనుకుని గలగల పారుతున్న కృష్ణానది నిత్యం పాదాభి షేకం చేసే అమరలింగేశ్వరస్వామి వారి ఆలయంలోని కళ్యాణ మండపం వింత శోభల్ని సంతరించుకుంది. అమరేశ్వర స్వామివారి కళిముఖంగా రంగస్థలం సిద్ధం చేయబడి పార్వతి రంగపూజకు సన్నద్ధం కాసాగింది. పట్టుచీరెల రెపరెపలు, సఫారీ సూట్ల గరగరలు ముందు వరుస నుంచి వినిపిస్తున్నాయ్. పార్వతి ఫ్రెండ్స్ విచ్చేసిన అతిథులపై పన్నీరు జల్లి గులాబీ పూవును చేతి కందిస్తున్నారు. రావాల్సిన అతిథు లంతా విచ్చేశారు. ప్రాతికేయులు

ఆరంభించింది పార్వతి.

ముందు వరసలో కూర్చున్న జర్నలిస్ట్ శ్రీహరి నోట్స్ రాసు కుంటూ స్టేజి వైపు చూశాడు.

గణపతిస్తోత్రం మొదలయింది.

"పాతికేళ్ల కోసారి గాని ఇలాంటి ముహూర్తం లభ్యంగాదట''

పెన్సిల్‌తో చకచక రాసుకున్నాడు శ్రీహరి.


రంగపూజ ఆరంభమయింది.

శ్రీహరి పెన్సిల్ కొత్త పదాల్ని అన్వే షిస్తూ భాషకందని భావాల్ని పుస్తక పరం చేయసాగాడు.

మృదు మధురమైన కంఠస్వరంతో ఎనౌన్స్ మెంటు మొదలయింది.

"గిరిజా కళ్యాణం'' నృత్య నాటిక — ఆ నాటికలోని విశేషాలు చెప్పుకు పోతోంది.

"కావ్యేషు నాటకం రమ్యమ్— కానీ నృత్య నాటిక కడురమ్యమ్ — కూచి



పంపాం! పూలు, పూజ సామాగ్రి, పూలదండలు, అతిథులకు మెమెంటోలు- అన్నీ మధ్యాహ్నం వరకే రెడీ! మన ప్రోగ్రామ్ గ్రాండ్ సక్సెస్- అందులో ఏ మాత్రం సందేహం లేదు''- వివరించాడు డాన్స్ మాస్టర్ తాండవకృష్ణ.

"అంతా మీ దయ- మరి వెళ్లొస్తాం

తమకు కేటాయించిన సీట్లలో ఆశీను లైయున్నారు.

ఆరున్నర గంటలయింది.

మంద్ర స్వరంతో సన్నటి సంగీతం- నెమ్మదిగా తెర తొలిగింది.

చీకటి వెలుగుల సంగమాన్ని రంగు రంగుల లైట్ల కాంతిపుంజాల మిశ్రమమై వింతశోభను కలిగిస్తుండగా ఆరంగేట్రం

పూడి నృత్య ప్రక్రియలోనే ఓ గొప్ప విలక్షణమైన ప్రయోగం''

ఏ పాయింటునూ వదలకుండా రాసుకు పోసాగాడు శ్రీహరి.

అనౌన్స్‌మెంటు ఆగిపోయింది — ఆర్కెస్ట్రా మొదలయింది.

స్టేజ్ మీద వింత వింత వెలు

గులు —

హఠాత్తుగా వెలిగిన రంగు రంగుల విద్యుద్దీపాలు—

ప్రేక్షకులకు నయనానందాన్ని కలిగించాయి.

"అంబా పరాకూ! దేవీ పరాకూ — మమ్మేలు మా శారదంబా పరాకూ..." గిరిజా కళ్యాణ ఘట్టం అతి మనోహరంగా ప్రదర్శింప బడుతోంది.

ప్రేక్షకులు తన్మయులై మరీ చూస్తున్నారు.

పార్వతి తండ్రి జానకిరామ్ 'పార్వతి' పాత్రలో తన కూతుర్ని చూసుకుని మరీ మురిసి పోతున్నాడు.

సీతమ్మ కెందుకో గుబులుగా వుంది. సంతోషంగా వున్నా మనసులో ఏదో తెలియని శంక ఆమెను పీడిస్తోంది.

శివునికి తపోభంగం కలిగించేందుకై మన్మధుడు బాణాల్ని ప్రయోగించాడు. శివునికి తపోభంగం వాటిల్లింది. మహోగ్ర రూపంధరించి లేచాడు శివుడు. పార్వతి ముందు వైపుకు అభినయ పూర్వకంగా జరిగింది. రతీదేవి నిలువెల్లా వణికి పోతోంది.

ముక్కంటి తన ఫాల నేత్రాన్ని తెరిచాడు. అభినయంలోని భాగంగా పార్వతి మరింత ముందుకొచ్చింది. స్టేజిపై లైట్లన్నీ ఒక్కసారి ఆరి పోయి తిరిగి వెలిగాయి. హఠాత్తుగా గావు కేక. మన్మధుడి స్థానంలో బూడిద కుప్ప — స్టేజ్ ముందున్న ఇల్యూమినేటెడ్ లైట్ల నుంచి ఓ పెద్ద మెరుపు — పార్వతి స్టేజ్ ముందు భాగంలో పడిపోయి వుంది.

ప్రేక్షకుల్లోంచి చప్పట్లు — హుషారుగా ఈలలు — కేకలూ!!

"ముక్కంటి కోపాగ్నికి మన్మధుడు భస్మమయే దృశ్యాన్ని గాంచిన పార్వతి స్పృహ కోల్పోయే ఘట్టంలో కుమారి పార్వతి అద్భుతంగా అభినయించింది — కాదు జీవించింది" నోట్స్ రాసుకున్నాడు జర్నలిస్ట్ శ్రీహరి.

ఆలయ ప్రాంగణంలో హఠాత్తుగా కరెంటు పోయింది.

ఏం జరిగిందో ఎవ్వరికీ అర్థం గావడం లేదు. స్టేజ్ పైకి హడావుడిగా పరుగెట్టు కొచ్చాడు ఎలక్ట్రిషియన్.

అతగాడు పెద్దగా అరుస్తూ ఆమెను స్టేజ్ మధ్యకు ఈడ్చుకొచ్చాడు.

"ఈ అమ్మాయికి షాక్ తగిలింది. ఎవరైనా డాక్టరుంటే రండి

అయిదు నిముషాల తరువాత లైట్లు వెలిగాయి.

"షి వజ్ ఎలెక్ట్రొక్యూటెడ్ — షి యీజ్ డెడ్" నాడిని పరీక్షించిన డాక్టర్ ప్రకటించేశాడు.

థియేటర్లో హాహా కారాలు చెలరేగాయి.

జానకిరామ్ కుప్ప గూలి పోయాడు.

సీతమ్మ కూతురి కళేబరంపై బడి అదే పనిగా రోదిస్తోంది.

జర్నలిస్ట్ శ్రీహరి వేళ్ళ మధ్య నుంచి పెన్సిల్ జారి క్రిందపడి దొర్లుకుంటూ వెళ్ళి అదృశ్యమైన సంగతి సైతం అతగాడు గుర్తించలేక పోయాడు.

డాన్స్ మాస్టర్ తాండవకృష్ణ చేతిలోని తాళాలు అలానే నిలిచి పోయాయి. ఆయన శిలలా బిగుసుకు పోయాడు.

నటరాజస్వామి విగ్రహం ముందు వుంచిన దీపం సెమ్మెలోని వత్తి కొడిగట్టుకు పోయింది.

నిర్జీవమైన పార్వతిని కార్లో ఎక్కించుకుని ఇంటికి తెచ్చారు.

సీతమ్మ రోదిస్తోంది. ఇరుగు పొరుగులు ఆమెను ఓదార్చే ప్రయత్నం చేస్తున్నారు.

"నేనే చంపాను నా పార్వతిని... నా చిట్టి తల్లిని నేనే చంపుకున్నాను... చేజేతులా పొట్టన బెట్టుకున్నాను" — గర్భశోకం కట్టలు తెంచుకోగా పెద్దగా అరిచింది సీతమ్మ.

ఆమెకు మతిభ్రమించిందని ఇరుగు పొరుగులు చెవులు కొరుక్కోసాగారు.

"ఏమండీ — నన్ను చంపెయ్యండీ — నాకు ఉరివేయండీ — ఇంకా చూస్తారేమిటండీ — మన చిట్టి తల్లిని నేనే 'చేతులారా చంపేనండీ" — జానకిరామ్ పైబడి హృదయ విదారకంగా ఏడుస్తోంది సీతమ్మ.

అంతటి దుఃఖంలోనూ భార్య వైపు విస్మయంతో చూశాడు జానకిరామ్.

"అవునండీ! — మీనుంచి ఓ నిజాన్ని దాచాను. ఈ రోజు సాయంత్రం అమ్మాయి బహిష్టు చేరింది. ఈ సంగతి మీకు గానీ, బయట వాళ్ళకు గానీ తెలిస్తే ప్రోగ్రామ్ ఆపుతారని నేనే ఈ పాపానికి వొడిగట్టాను. ఆ నటరాజస్వామి నన్ను శిక్షించాడండీ — మనమ్మాయి చావుకు నేనే.... నేనే కారణమండీ" —ఆపుకోలేని దుఃఖంతో స్పృహ కోల్పోయింది సీతమ్మ.

"అదంతా ట్రాష్" — అన్నారు నాస్తికులు.

"అవున్నిజమే — అపచారం జరిగింది" అన్నారు ఆస్తికులు.

"అంతా కర్మ — చేసుకున్నవాళ్ళకు చేసుకున్నంత మహదేవ" అన్నారు మధ్యరకం వాళ్ళు.

మరికొందరు మూఢ భక్తులు పార్వతి పేరిట గుడి కట్టించాలని ప్రతిపాదించి ప్రచారం సాగిస్తుంటే... సందట్లో సడేమియాలా గుడిపేరిట చందాలు వసూలు చేయసాగాడు ఆ ఊరి మాజీ సర్పంచ్!?!?!? ●

తదుపరి సీరియల్

# సైకో

డా॥ జి. సమరం అద్వితీయ నవల